




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 31 జూలై 2025 పేజీలు 11


### ప్రతి ఒక్కరు మొక్కలు నాటి

# పర్యావరణాన్ని కాపాడాలి

### రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 30): ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, విద్యార్థి దశ నుండే పర్యావరణ సంరక్షణ పై, పచ్చదనం వలన కలిగే ప్రయోజనాల పై అవగాహన కలిగించాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సూచించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మిగతా 2లో

## మాట తప్పం... మడమ తిప్పం...

- ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కేశంపేటలో రేషన్‌కార్డుల పంపిణీ, అభివృద్ధి పనులు ప్రారంభం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 30): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పదు.. మడమ తిప్పదని.. ఇచ్చిన హామీలన్ని తూచ తప్పకుండా నెరవేరుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. కేశంపేట మండలంలోని వేములనర్వ, పుట్టోనిగూడ, అల్వాల, కొత్తపేట, సుందరాపురం, కేశంపేటలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని అశోక్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 18 నెలల్లో చేసి చూపెట్టిందని, నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ కుటుంబం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిందన్నారు. మిగతా 2లో

## విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి
- కీసర గురుకులంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన
- ఫెర్టిలైజర్ షాపులో తనిఖీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కీసర మేజర్ న్యూస్ (జూలై 30): విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు ఆధునిక సాంకేతిక పరి జ్ఞానం అందు బాటులోకి రావాలన్నదే లక్ష్యమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. మిగతా 3లో

## రెచ్చిపోతున్న 'పుష్పరాజ్'లు...!





2లో

- అడ్డగోలుగా చెట్ల నరికివేత
- తరలిపోతున్న కలప సంపద
- అడ్డుకున్న వారిపై బెదిరింపులు

### ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధి పనులను

# వెంటనే పూర్తి చేయాలి

- ప్రభుత్వఅస్పత్రుల్లో అత్యవసం విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాలి
- రాష్ట వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్ద వెల్లడి



**తాండూరు మేజర్ న్యూస్ :(జూలై 30)** తాండూరు పట్టణం లో నిర్మాణంలో ఉన్న కొడంగల్ కు సంబంధించి కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల పనులను వెను వెంటనే పూర్తి చేయాలి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్ దు పేర్కొన్నారు.

తాండూరు పట్టణంలో ఆమె బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, తదితర అధికారులతో కలిసి వైద్య కళాశాల నిర్మాణం పనులు, ప్రభుత్వఅస్పత్రి, మాత శీశు ఆరోగ్య కేంద్రంను పరిశీలించారు. మిగతా 3లో

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి

# పర్యావరణాన్ని కాపాడాలి





**మొదటిపేజీ తరువాయి...** గుమ్మడివల్లి ఫారెస్ట్ ఏరియాలో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని సీడ్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీడ్ బాల్ తయారీ పురాతన కాలం నాటిదని, జపాన్ లో సీడ్ బాల్ తయారీ విధానం ఉండేదని, విత్తన బంతులను బంక మట్టి, కంపోస్ట్ వంటి వాటితో కలిపి బంతులుగా తయారు చేస్తారని, అడవులలోని ఖాళీ ప్రదేశాలలో మనుషులు, వాహనాలు వెళ్లని ప్రాంతాల్లో ఈ విత్తన బంతులను విసిరితే చాలు వాటిలో ఉన్న విత్తనాలు మొలకెత్తుతాయని అన్నారు. ఇది సహజంగా మొక్కలు పెరిగేలా చేస్తుందని, రసాయన ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదు, వాటికవే మొక్కలు మొలకెత్తుతాయని తెలిపారు. స్థానిక విత్తనాలు, బంకమట్టి, కంపోస్ట్ మిశ్రమంతో తయారు చేయబడిన విత్తన బంతులను (సీడ్ బాల్స్) బహిరంగ లేదా బంజరు ప్రాంతాలలో వేయడానికి రూపొందించడం జరిగిందని తెలిపారు. విరివిగా చెట్లను నాటడం వలన అడవిని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. రాష్ట్రమంతటా పచ్చదనం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ చెట్లను నాటలని సూచించారు. చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యాన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని, భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలను పెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్కలు నాటలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయడం ఎంతో సంతోషంగా ఉందని, పిల్లలకు చిన్నతనం నుండే ప్రకృతి పట్ల, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగించాలని తెలిపారు. ఇది చాలా మంచి కార్యక్రమమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తొడ్పడాలని పిలుపునిచ్చారు. ఓపెన్ ఫారెస్ట్‌లో చెట్లను నాటడం కష్టంగా మారినప్పుడు ఈ సీడ్ బాల్ (విత్తన బంతులు) కార్యక్రమం బాగా పని చేస్తుందన్నారు. పర్యావరణానికి మేలు చేసే ఇలాంటి కార్యక్రమాలు అవసరం అని ఇలాంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని సురేఖ సూచించారు. అనంతరం మంత్రి విద్యార్థులతో, స్థానిక ప్రజాప్రతినిధులతో, అధికారులతో కలిసి విత్తన బంతులను గుమ్మడివల్లి ఫారెస్ట్ ఏరియాలో వేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట చీఫ్ కన సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ప్రియాంక వర్గీస్, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, పారెస్టు రేంజ్ అధికారి భావన, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడ్పీటీసీ పాండురంగారెడ్డి, కృష్ణా నాయక్,సత్యనారాయణ, ఢిల్లీ శ్రీధర్, ప్రశాంత్, జగన్,మహేందర్, కృష్ణ,కుమార్, విద్యార్థులు, ఎంపిడివో సరిత, తహసీల్దార్ గోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రెచ్చిపోతున్న 'పుష్పరాజ్' లు...!



అడ్డుకుని అధికారులకు ఫిర్యాదు చేసిన రైతు వెంకట్‌రెడ్డి

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 30): షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో రోజురోజుకు అక్రమంగా చెట్లను నరికి వ్యాపారం చేసుకునేవారు పేట్రేగిపోతున్నారు. పుష్ప సినిమాను తలపించే మాదిరిగా ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేయడమే గాక భయభ్రాంతులకు గురిచేయడం వారికి అలవాటుగా మారింది. ఇటీవలే కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామ పరిధిలో అక్రమంగా చెట్లను నరికి తరలిస్తుండగా పట్టుబడిన ఘటన మరవక ముందే బుధవారం ఫరూఖ్‌నగర్ మండలంలో మరో సంఘటన వెలుగుచూసింది. మండల పరిధిలోని బుచ్చిగూడ గ్రామ శివారులో కొందరు వ్యక్తులు అక్రమంగా చెట్లను నరికి తరలించే క్రమంలో గ్రామానికి చెందిన రైతు అడ్డుపడ్డాడు. అక్రమంగా నరికివేసిన కలపను లారీల్లో లోడ్ చేస్తున్న సమయంలో పక్క పొలానికి చెందిన రైతు వెంకట్ రెడ్డి తన భూమి వద్దకు వె ళ్లే క్రమంలో దారికి అడ్డంగా వాహనాలు నిలిపి ఉన్నాయి. దీంతో మీకు చెట్లు కొట్టే అనుమతి ఎవరు ఇచ్చారు ? దారికి అడ్డంగా వాహనాలు నిలిపి మీరు చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో సదరు కలపను తరలించడానికి వచ్చిన వారు రైతుతో అమర్యాదగా వ్యవహరించారు. అంతేకాదు ఎక్కువ మాట్లాడి తే కేసులు పెడతామని అల్టిమేటం జారీ చేసినట్లు రైతు తెలిపారు. ఆటవిశాఖ అధికారుల నిఘా వైఫల్యం కారణంగానే కొంతమంది సిండికేట్‌గా ఏర్పడి అక్రమంగా చెట్లను నరికి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే విమర్శలున్నాయి. అక్రమ వ్యాపారస్థుల తీరును గమనించిన సదరు రైతు ఫారెస్టు అధికారులకు, మీడియా ప్రతినిదులతో పాటుగా 100 ద్వారా స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. రైతు అందించిన సమాచారం మేరకు ఫారెస్టు బీట్ ఆఫీసర్ వినోద్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించడంతో పాటుగా లారీని అదుపులోనికి తీసుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా అసలు షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో నిత్యం ఇలాంటి సంఘటనలు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. ఇంత దర్జాగా చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్న వారెవరు..? ఎవరి అండ చూసుకుని అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారనే ప్రశ్నలు నియోజకవర్గంలో చర్చగా మారాయి. ఇప్పటికైనా ఆటవీ శాఖతో పాటు సంబందిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# మాట తప్పం... మడమ తిప్పం...



**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణలో గత పదేళ్ళలో ప్రజలకు ఒరింగేదేమి లేదని, కేసీఆర్ కుటుంబం, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు బాగు పడ్డారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రం బాగు కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎన్నో అడ్డంకులు కల్పిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని అవరోధాలు కల్పించిన అభివృద్ధిని ఆపలేరన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు కొత్త రేషన్‌కార్డులు, రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎస్సీ రిజర్వేషన్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను కల్పించిన ఘనత కాంగ్రెస్ దక్కుతుందని తెలిపారు. గతంలో అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డిని కేశంపేట మండలం కొత్తపేటకు తీసుకువచ్చి చాలా అభివృద్ధి జరిగే విధంగా కృషి చేశామని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కూడా కేశంపేట మండలానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ, తాసీల్దార్ అజం అలీ, ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య, సీఐ నరహరి, ఆర్ఐ నివేదిత, ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, మాజీ జడ్పిటిసి తాంద్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, మహిళ పార్టీ, బాక్ల అధ్యక్షురాళ్లు రాణి, అనసూయమ్మ, నాయకులు శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, చేవెళ్ల నర్సింలు, సుందరయ్య, రావుల పెంటయ్య, ప్రకాష్‌గౌడ్, శ్రీనాథ్, నాని, తైద పర్వతాలు, కోడూరి రాములు, విజయరెడ్డి, బాలోజీ, శ్రీకాంత్‌రెడ్డి, భీమయ్య, దర్శన్‌లతో పాటు లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్యకర్త కష్టాల్లో నేనున్నా : మురళి కృష్ణ యాదవ్

**- రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి పరామర్శ**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:30): మండల పరిధిలోని వనం పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్య కర్తలు చెన్నయ్య, స్వామి అనే కార్యకర్తలను పరామర్శించారు. బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వై మురళి కృష్ణ యాదవ్ మాట్లాడతూ మన కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినప్పుడు నేనున్నానని ఆయన తెలిపారు. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ న్న వారిని పరా మర్శించి, వైద్యలను కలసి మెరుగైనవైద్యచికిత్స అందించాలని సూచించారు. వారి వెంట మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, మాల మల్లేశ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు సీసీ కెమెరాల అందజేత



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 30): కేశంపేట మండలం సంతాపూర్ ప్రభుత్వ పాఠశాలకు గ్రామ బీఆర్ఎస్ నాయకుడు సాజిద్ తన స్వంత ఖర్చులతో సీసీ కెమెరాలను అందజేశారు. సీసీ కెమెరాలను అందుకున్న పాఠశాల ఉపాధ్యాయులు సాజిద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వరలక్ష్మీ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యాయులు అరుణ్, సుష్మ, శ్వేత, అంగన్‌వాడీ టీచర్ శివలీల, గ్రామస్తులు రమేష్, బాలరాజు, మొకిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుకు చర్యలు తీసుకోవాలి



విద్యార్థుల చేత గణితం చేయించిన కలెక్టర్...



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకుంటున్న కలెక్టర్.

**మొదటిపేజీ తరువాయి...**
బుధవారం ఆయన కీసరలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యా, హాస్టల్, వంటగది, ల్యాబ్ తదితర విభాగాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థులతో ముఖాముఖీ**
విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ – యూనిఫామ్స్, టెస్ట్ బుక్స్, వర్క్ బుక్స్ అందాయా? మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం సమయానికి అందుతున్నదా? వంటి విషయాలపై ఆరా తీశారు. వసతి గృహాల్లో బోధన తీరుపై అధ్యాపకులను ప్రశ్నించారు. గత విద్యా సంవత్సర ఫలితాలపై సమీక్షించి – ఈసారి ఇంటర్, 10వ తరగతుల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.



ఎరువుల షాపులో స్టాక్ రిజిస్టర్లు పరిశీలిస్తున్న కలెక్టర్ – అధికారులకు సూచనలు.

**నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి**
10వ తరగతి తరగతులను పరిశీలించిన కలెక్టర్, బ్లాక్ బోర్డుపై లెక్కలు చేయించిస్తూ విద్యార్థుల గణిత పటిమను పరీక్షించారు. టెక్నాలజీ అనుసంధానంతో నైపుణ్యాలు పెరగాలన్న ఉద్దేశంతో ఉపాధ్యాయులకు ప్రత్యేక సూచనలు చేశారు. కంప్యూటర్లను సమకూర్చి విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలన్నారు.

**లైటింగ్, పరిశుభ్రతపై చర్యలు**
పరిసరాల్లో లైటింగ్ లేక విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని విద్యార్థుల ఫిర్యాదు నేపథ్యంలో – తక్షణమే లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డిని ఆదేశించారు. అలాగే పరిసరాల్లో పరిశుభ్రతను మెరుగుపరచాలన్నారు.

**వంటగది పరిశీలన – విద్యార్థులతో కలిసి భోజనం**
వంటగదిని పరిశీలించిన కలెక్టర్ – నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని సిద్ధం చేయాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, భోజనం రుచికరంగా ఉందని ప్రశంసించారు. విద్యార్థులు సమయానికి భోజనం చేసేలా పర్యవేక్షణ ఉండాలన్నారు.

**ఫెర్టిలైజర్ షాపులో తనిఖీ**
తర్వాత కీసరలోని ఫెర్టిలైజర్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ – స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. కంపెనీ వారీగా ఎరువులు, క్రిమిసంహారక మందుల నిల్వలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూరియాపై రైతుల అధిక ఆధారపాటు నేపథ్యంలో – ఇతర ఎరువులపై కూడా అవగాహన కల్పించాల్సిన అవసరమన్నారు. నకిలీ ఎరువుల విక్రయాలను నివారించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ పర్యటనలో జిల్లా పాఠశాలల కన్వీనర్ జి. రజినీకాంత్, ప్రిన్సిపాల్ టి. మహాలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి కె. చంద్రకళ,మండల వ్యవసాయ అధికారిణి వి. మధవి లత,దమ్మాయి గూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి,మండల డిప్యూటీ తహశీల్దార్ అశ్విన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్రనాయకుడు ఎం రాజీరెడ్డికి కడసారి వీడుకోలు తెలిపిన స్పీకర్, శశిధర్‌రెడ్డి



రాజీరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న స్పీకర్

**మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై 30)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి మత్రి రాజీరెడ్డి అకస్మికంగా మృతి చెందడంతో వారి పార్థివ దేహానికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌జి.ప్రసాద్‌కుమార్, దేశప్రకృతి విపత్తులమాజీ చైర్మన్ మట్టి చైర్మన్‌రెడ్డి,మట్టి లక్ష్మారెడ్డి,మాజీ,సర్పంచ్ మల్లయ్యలు తదితరులు రాజీరెడ్డి కి కడసారి నివాలులు అర్పించారు.రాజీరెడ్డి తనకు ఊహ తెలిసిన నుండి కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండి వివధ ఓధాలు నిర్వహించి.అంచలంచలుగా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడుగా ఎదిగి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.గత రెండు రోజుల క్రితం సేవా కార్యక్రమాలు చేయడానికిడిల్లికివెళ్ళాడని ఆగ్రకు చేరుకోగానే అకస్మత్తుగా కింద పడి పోయాడని పక్కనున్నవారు చూడగ మృతి చెందినట్లు తెలిపారు.
పలువురు రాజీరెడ్డికి నివాళులు అర్పించారు.

# యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా కృష్ణంరాజు



యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నియమితులైన కృష్ణంరాజు

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 30):** యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా కొడంగల్ పట్టణానికి చెందిన యం.కృష్ణంరాజు నియమితుల య్యారు. ఈ మేరకు మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. యూత్ కాంగ్రెస్‌లో జాతీయ కో–ఆర్డినేటర్ హోదాలో చురుకుగా పాల్గొంటున్న ఆయనను యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి పదవీ వరించింది. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గె, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి




అస్పత్రినీ సందర్శించిన దృశ్యం.

**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి మ్యాప్ ను పరిశీలించి అన్నీ రూమ్స్ కు సీరియల్ నెంబర్స్ వేయాలి అని, సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్, సీసీటీవీ లుఏర్పాటు, సెక్యూరిటీ రూమ్ ఏర్పాటు, వాటర్. లైట్స్, తదితర పనులు వెంటనే వారం రోజుల్లో పూర్తి చేయాలి అని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనులను వేగవంతం చేయాలి అని, ఎలాంటి అశ్రద్ధ చేయవద్దు అని అన్నారు. అనంతరం టౌన్ లోని ప్రభుత్వఅస్పత్రి నీ సందర్శించారు అధికారులతో కలిసి ప్రతి రూమ్ ను. ప్రతి వార్డును తిరిగి అక్కడి సిబ్బందితో మాట్లాడారు రిజిస్టార్స్ ను పరిశీలించి అస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి అని పేర్కొన్నారు ఆయా విభాగల్లో పనిచేస్తున్న సిబ్బంది గురించి అరా తీసి ఇక్కడ ఎంత కాలం నుండి పనిచేస్తున్నారు అని తెలుసుకున్నారు. అస్పత్రిలోని ఐసీయు, డయాగ్నిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డు, జనరల్ వార్డు, ఆర్థోపేటిక్, గొంతు, ముక్కుసంబందించిన ఓపీ లను పరిశీలించారు. శా నిటేషన్ సిబ్బంది హాస్పిటల్‌ను శుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు మాత శిశు ఆరోగ్యకేంద్రంను విజిట్ చేసి వివిధ విభాగలను పరిశీలించారు. గర్భిణీ మహిళల విషయంలో జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, కొడంగల్ కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డీ, జీజీఎచ్ మాలతీ, సూపరిండెంట్ సునీత, తహసీల్దార్ తారసింగ్, కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డీ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, ఈఈ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి...

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్




టీ స్టాల్ ప్రారంభిస్తున మార్కెట్ కమిటీ చైర్మన్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 30)
యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలనీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ లో నూతన టీ స్టాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత సమయం వృధా చేసుకోకుండా ఎదో ఒక రంగంలో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చేపల వ్యాపారులకు కెసీసీపై అవగాహన

## ... ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రతపై శిక్షణ



కెసీసీ పై..మహిళా చేపల వర్తకులకు అవగాహన కల్పిస్తున్న లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ ప్రసాద్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 30):**
చేపల వ్యాపారులకు తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చే లక్ష్యంతో రూపొందిన కిసాన్ క్రెడిట్ కార్డు (కెసీసీ) పథకంపై అవగాహన కల్పించేందుకు మంగళవారం జిల్లాలోని మల్కాజిగిరిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సును జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారిణి సుకీర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి. శివప్రసాద్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మన్నె రాజు, ఉపాధ్యక్షుడు కపర్తి మోహన్ కృష్ణ, మల్లికార్జున నగర్ మహిళా సంఘ అధ్యక్షురాలు రాజమణి, వెటర్నరీ డాక్టర్ స్వాతి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కెసీసీ ద్వారా మత్స్యకారులు తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా సులభంగా రుణం పొందవచ్చు. దీని ద్వారా వారు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించవచ్చు. ఈ పథకానికి సంబంధించిన అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానం వంటి అంశాలపై మేం అవగాహన కల్పించాం. అంతేకాక, సైబర్ భద్రత మరియు ఆర్థిక అక్షరాస్యతపై కూడా శిక్షణ ఇచ్చాం" అని తెలిపారు.ఈ కార్యక్రమానికి సొసైటీకి చెందిన 100 మందికి పైగా మహిళా చేపల వ్యాపారులు హాజరై చురుకుగా పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**▶▶ మాడ్గులలో 666మంది లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు, 2300 కుటుంబసభ్యుల చేర్పుతో కూడిన రేషన్‌కార్డులు, 10 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణి ▶▶ పార్టీలు, పదవులతో నిమిత్తం లేకుండ ప్రజాసేవ చేస్తున్నా : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 30): 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను పారదర్శకంగా అమలుచేస్తూ అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని కల్వకుర్తి ఎమ్మెల్యే క సిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలు, పదవులతో నిమిత్తం లేకుండ ప్రజల సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 666 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన కొత్త రేషన్‌కార్డులు, 2300 కుటుంబసభ్యుల చేర్పులతో జారీ అయిన రేషన్‌కార్డులతో పాటు 10 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రైతువేదికలో తహసీల్దార్ వినయ్ సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, నాయకులతో కలిసి లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు అండగా వుంటూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తాండాల అభివద్ధికి కృషిచేస్తానని తెలిపారు. నిస్వార్ధంగా ప్రజాసమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న తనపట్ల ఇటీవల కొందరు తప్పుడు ప్రచారంతో కూడిన వీడియోను పోస్ట్‌చేయడం వారి అవివేకానికి నిదర్శనమని ఎమ్మెల్యే ఒకింత అసహనం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసే మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మాజీ ఎంపిపిలు అన్నెపాక జంగయ్య, దుగ్గింపూడి మర్రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, అందుగుల మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, నాగిల్ల మాజీ సర్పంచ్‌లు బొజ్జ నరేందర్‌రెడ్డి, పల్లేటి జంగయ్య, అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, గుడితాండ మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, ఏఎమ్‌సి డైరెక్టర్లు పల్లే జంటయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని నివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, అందుగుల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పందుల వెంకట్‌గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం : ఎమ్మెల్యే కాలే యాదయ్య







శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 30) శంకర్పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం రోజున శంకరపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ సిబ్బందికి రైన్ కోట్ మరియు గ్లౌస్ అప్రాన్లు అందజేశారు. మున్సిపాలిటీ వారు కొత్తగా తీసుకొచ్చిన ట్రాక్టర్ కం డోజర్ కం స్లీపింగ్ మిషన్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద గల పార్కు స్థలంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న శంకర్పల్లి మున్సిపాలిటీకి తాను ఎల్లప్పుడూ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమం ద్వారా చెట్లను పెంచడం ద్వారా వాతావరణం కాలుష్యం కాకుండా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తన వంతు కర్తవ్యంగా రెండు మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్వేత పాండురంగారెడ్డి, వాణి ప్రకాష్, నాయకులు ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్లాట్లు కేటాయించండి తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేత

**గోసాల ఏర్పాటుకు ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తాం ఎంకేపల్లి గ్రామస్తుల వెల్లడి**



మొయినాబాద్ నేచర్ న్యూస్ (జులై 30 ) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంకేపల్లి రెవెన్యూ లోని సర్వే నంబర్ 180 లో భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం నిర్మిస్తున్న గోశాలకు రైతులందరం పూర్తిగా సహకరిస్తామని స్థానిక తాసిల్దార్ గౌతమ్ కుమార్ కు తెలిపారు బుధవారం మండల కార్యాలయంలోని తాసిల్దార్ కు బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి ఎంకేపల్లి గ్రామస్తులు కలిసి భూములు కోల్పోతున్న అర్హులైన రైతులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు గత 70 సంవత్సరాలుగా అదే భూముల్లో బతుకులు ఎల్లపుచ్చిన నిరుపేద రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం నిర్ణయించిన 300 గజాల ఇల్లు స్థలాన్ని ప్రతి ఒక్కరికి అన్యాయం జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని అధికారులను కోరారు ప్రభుత్వం కోరినట్టు గోశాల నిర్మాణానికి భూములు కోల్పోయిన ప్రతి రైతు వారితోపాటు గ్రామస్తులందరూ సహకరిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎన్కేపల్లి రైతులు పాల్గొన్నారు.

# హద్దురాళ్ల ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బాధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు**



మంచాల, మేజర్ న్యూస్ (జులై 30) : మండలంలోని చిత్తాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 79లో గల పట్టా భూమిలో హద్దురాళ్లు (కడీలు) ద్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తాళ్లపల్లి గూడ గ్రామానికి చెందిన రైతులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాళ్లపల్లి గూడ గ్రామానికి చెందిన రైతులు పొలమోని ఆశయ్య, భిక్షపతి, కొయుగూర సుధాకర్ , భాస్కర్, కరుణాకర్, పొలమోని ప్రభు లకు చిత్తాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 79లో 25 గుంటల పట్టా భూమిని సాగు చేసుకొని జీవిస్తున్నామని, భూమికి సంబంధించిన అన్ని హక్కులు మాకే ఉన్నాయని కోర్టు కూడా తీర్పునిచ్చిందని తెలిపారు. అయినా చిత్తాపూర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మా భూమిలోకి ఎవరూ లేని రాత్రి సమయంలో దౌర్జన్యంగా ప్రవేశించి హద్దురాళ్లు (కడీలు) లను ద్వంసం చేశారు. పైగా మాపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. భద్రత కోసం ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాను కూడా ఎత్తికెళ్లినట్లు చెప్పారు. సుమారు రూ. 2లక్షలు ఆస్థి నష్టం చేశారని భాధిత రైతులు వాపోయారు. వారి నుండి మాకు ప్రాణ హాని ఉందని, కావునా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలని కోరారు.

# డీఎస్సీ-2003 ఉపాధ్యాయులు పాత పెన్షన్‌కు అర్హులే

**-కీలక తీర్పు వెలువరించిన హైకోర్టు -హర్షం వ్యక్తం చేసిన పెన్షన్ పోరాట సమితి పూర్వ అధ్యక్షులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 30) : డీఎస్సీ-2003 నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులు పాత పెన్షన్ పథకానికి అర్హులని హైకోర్టు వెలువరిచిన తీర్పు హర్షనీయమని డీఎస్సీ-2003 పాత పెన్షన్ పోరాట సమితి పూర్వ అధ్యక్షులు గణపురం సురధీర్ అన్నారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయులు పాత పెన్షన్‌కు అర్హులని హై కోర్టు కీలక తీర్పు వెలువరించిందన్నారు. 2004 ఆగస్టు 31వరకు అమల్లో ఉన్న పాత పెన్షన్ పథకాన్ని డీఎస్సీ-2003 నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు అమలు చేయకపోవడం చట్టవిరుద్ధమని, వారికి 2004 సెప్టెబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం అమలు చేయడం చెల్లదని మంగళవారం హైకోర్టు పేర్కొందన్నారు. గత 15ఏళ్ల సుధీర్ఘ పోరాట అనంతరం తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చి డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం, జీపీఎఫ్ ఖాతాలు వర్తింపజేయాలని ప్రభుత్వానికి సూచించడం శుభసూచికమన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే డీఎస్సీ-2003 పాత పెన్షన్ అమలు చేసి ఆర్థిక భద్రత కల్పించాలని కోరారు.

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి రుణపడి ఉంటాం: ఖుబా కాలనీ ప్రజలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 30):ఖుబా కాలనీ సమస్యలను పరిష్కరించినందుకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి రుణపడి ఉంటామని ఖుబా కాలనీ ప్రజలు అన్నారు. ఈ మేరకు బుధవారం ఖుబా కాలనీ ప్రజలు బిఆర్ఎస్ నాయకులు బదర్ హుస్సేనీతోపాటు మాజీ కౌన్సిలర్లు షైక్ ఆఫ్జల్, పల్లపు శంకర్లతో కలసి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి సన్మానించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ. ఖుబా కాలనిలో ఇటీవల రెవన్యూ ఇరిగేషన్ అధికారులు మార్కింగ్ చేయడంతో సబితా ఇంద్రారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేశారన్నారు.ఖుబా కాలానికి అవుట్ లేట్ ఏర్పాటు చేశారని, అంతర్గత రోడ్డులలో భూగర్భ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలనీ కోరగా ఎమ్మెల్యే జల్ పల్లి మున్సిపాలిటి కమిషనర్ కు వెంటనే ఖుబా కాలనిలో అంతర్గత రోడ్డులలో భూగర్భ డ్రైనేజ్ కు ప్రాణిలకలు తయారు చేసి నిధులు మంజూరు చేయాలనీ ఆదేశించారన్నారు. ఖుబా కాలనీ వాసులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి రుణ పడి ఉన్నామని ఎప్పటికి సబితా ఇంద్రారెడ్డి వెంటే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఖుబా కాలనీ ప్రజలు, జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# పోలీసు సిబ్బంది అంకిత భావంతో పని చేయాలి

### కొడంగల్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ శ్రీనివాస్

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 30):** పోలీసు సిబ్బంది అంకిత భావంతో పని చేయాలని పరిగి డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొడంగల్ పోలీస్టేషన్‌ను డీఎస్పీ సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై జీవీ.సత్యనారాయణతో పెండింగ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వానికి తావివ్వకూడదని సిబ్బందికి సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మసులుకోవాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్కిల్ పరిధిలో చేపట్టాల్సిన భద్రత చర్యలపై పలు సూచనలు చేశారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వాహణ, భద్రతకు సంబంధించి పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారనఖు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నారు.



సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై జీవీ.సత్యనారాయణతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్

# పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ పథకం

- ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 30):** ఇందిరమ్మ పథకంతో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకం ప్రవేశపెట్టిందని, దశలవారీగా పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఆరవ వార్డులో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం దశలవారీగా ఇందిరమ్మ పథకం ద్వారా పేదలందరికీ ఇండ్లను అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందరాదని దశలవారీగా అర్హులైన పేదలందరికీ ఇండ్లు సాంక్షన్ చేస్తామని తెలిపారు. డిసిసి మాజీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఫారుక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త సిరాజ్, రెహమాన్, బొక్క సత్తిరెడ్డి, నర్సింగ్ రావు, గోదా గణేష్ యాదవ్, సాయి యాదవ్, ఇంది రమ్మ కమిటీ సభ్యులు నీలం లావణ్య, అమీరిశెట్టి పుష్పలత, సల్మాన్ రాజ్, ప్రణయ్, మున్సిపల్,నిర్మాణ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో అద్వానంగా మారిన రోడ్లు

- వెంటనే మరమ్మతులు చేయాలి
- వికారాబాద్ జిల్లా బీజేపి అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 30):** బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో అద్వాన్నమైన రోడ్ల పరిస్థితి పై ఆర్ అండ్ బిడిఈ వినతి పత్రం అందజేశారు. వికారాబాద్ జిల్లాలోని ప్రధాన రోడ్లు ముఖ్యంగా వికారాబాద్ నుంచి తాండూర్, వికారాబాద్ నుంచి పరిగి సిద్దలూరు నుంచి తంగడపల్లి మీదుగా హైదరాబాద్ రోడ్ తాండూర్ నుంచి కొడంగల్, తాండూర్ నుంచి చించోలి మార్గం ,తాండూర్ నుంచి మర్పల్లి ,మోమిన్ పేట్ మార్గం ఇలా జిల్లాలోని అనేక ముఖ్యమైన రహదారుల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది దీనికి తోడు గతంలో ఈ రోడ్లను వేసిన వేయించిన అధికారులు నాయకులు కమిషన్లు ఇవ్వడం కోసం కాంట్రాక్టర్లు నాణ్యత లేని రోడ్లు వేసిన కారణంగా అవి ఒకటి లేదా రెండు సంవత్సరాల్లోనే పూర్తిగా ప్రయాణాలు కనుగుణంగా లేకుండా తయారవుతున్నాయి. ప్రజా అవసరాల నిమిత్తం రోడ్డు మార్గాన్ని సమగ్రంగా పరిశీలించి ఎవరైతే ఇలాంటి రోడ్డును వేశారు వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకొని ప్రజలకు సౌకర్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా తాండూర్ నుండి కొడంగల్ వెళ్లే మార్గంలో ఉన్న కాగ్న నదిపై గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన బ్రిడ్జి వర్షాల కారణంగా రోడ్డు మధ్యలో గుంతలు ఏర్పడ్డాయి దాని కారణంగా ఆ బ్రిడ్జి యొక్క పూర్తి సామర్థ్యం భయానక పరిస్థితి తయారయ్యే అవకాశం ఉంది కాబట్టి ఆ బ్రిడ్జిని వేసిన కాంట్రాక్టర్ ను అప్పటి అధికారులను వెంటనే రీకాల్‌చేసి ఆ బ్రిడ్జికి పూర్తిస్థాయిలో ప్రజాఅవసరాలకు అనుగుణంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి , నవీన్ అసెంబ్లీ ఇంచార్జ్ , విజయ్ రాజ్ జిల్లా కార్య దర్శి, అమరేందర్ రెడ్డి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ , సాయిబుజంగారెడ్డి జడ్పీ ఇన్చార్జ్ బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 30)**కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో తమతో పాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు ఆకస్మిక మరణం పొందడం వల్ల వారి కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. బుధవారం కుల.కచర్ల మండలం అంతారం గ్రామానికి చెందిన బోయిని ప్రభాకర్ చనిపోయారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో పుట్టాపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007లో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు వారి కుటుంబానికి రూ.25000 వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి తమ వంతు అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాటి బాల్య స్నేహితులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను నిలువరించేందుకు ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలి...

### - ఎస్పీ నారాయణ రెడ్డి




**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 30):** మానవ అక్రమ రవాణా నిలువరించేందుకు ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎస్పీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ తో కలిసి మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి నడుం బిగించాలని తెలిపారు. బాలల అక్రమ రవాణా పిల్లలపై లైంఘిక అఘాయిత్యాలకు వ్యతిరేకంగా సాధన సంస్థ పనిచేయడం హర్షణీయం అన్నారు. పిల్లలు అక్రమ రవాణాకు గురికాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాధన ఎన్జీఓ ప్రతినిధులు నర్సింహులు, అంజయ్య, రోజా తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం...

### మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



ప్రిసిడింగ్ అందిస్తున్నా మార్కెట్ కమిటీ చైర్మన్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 30)**
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. దశల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, స్థానిక నాయకులు కృష్ణయ్య, బాలకృష్ణ, చంద్రయ్య, ఆనంద్, అంబు, శివ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పన్నాల కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 30):** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, ఘట్‌కేసర్ మండల బిఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డిని నగరంలోని నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఔషపూర్, ఎదులాబాదులో అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ బిఆర్‌ఎస్ నాయకులు చామకూర భద్రారెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ చైర్మన్ డొంకెని బిక్షపతి గౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కొండల్ రెడ్డిని శాలువా, పూలమాలలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
గురువారం
31 జూలై 2025

# ఎమ్మెల్యే కసిరెడ్డిపై విమర్శలు చేస్తే ప్రజలు సహించరు

▶▶ గతంలో మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీగా కసిరెడ్డి చేసిన అభివృద్ధి మినహా గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో మాడ్గుల మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. ▶▶ రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డిపై విమర్శలు చేయడం సూర్యుడిపై దుమ్మెత్తి పోయడం లాంటిదే ▶▶ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషిని వివరించిన మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 30): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కల్వకుర్తి మొదటి ఎమ్మెల్యేగా డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి హాయంతో పాటు రెండు పర్యాయాలు శాసనమండలి సభ్యులుగా, ప్రస్తుతం కల్వకుర్తి శాసనసభ్యులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాయంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి అన్నారు. అనునిత్యం అన్ని మండలాల్లో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉంటూనే కోటల రూపాయల నిధులతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్న ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే ప్రజలు క్షమించరని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డిని విమర్శిస్తూ ఇటీవల కొందరు సోషల్‌మీడియాలో చేసిన పోస్టులను జోజిరెడ్డి తీవ్రంగా ఖండించారు. గతంలో కల్వకుర్తి ఎమ్మెల్యేగా వంశీచంద్‌రెడ్డి రైతు చైతన్యయాత్రలు చేపట్టి మండలానికి సాగునీటి సాధనకై కృషిచే యగా అప్పట్లో శాసనమండలి సభ్యులుగా వున్న కసిరెడ్డి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలకు భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందించడానికి కృషిచేశారని జోజిరెడ్డి వివరించారు. అదేవిధంగా కాంగ్రెస్‌కు చెందిన వంశీచంద్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిల హాయంలోనే కల్వకుర్తిలోని అన్ని మండలాల్లో కోట్ల రూపాయల నిధులతో సిసిరోడ్లు, బిటిరోడ్లు మంజూరైనట్లు ఆయన వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి అందించడానికి నిస్వార్థంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని విమర్శించాలనుకోవడం సూర్యుడిపై దుమ్మెత్తి పోసినట్లే అవుతుందని జోజిరెడ్డి పేర్కొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయం ఆకస్మిక తనిఖీ...

- నాసిరకం కూరగాయలు, భోజనం తయారు చేయడం పై సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం - విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు - ఎమ్మెల్యే కాలే యాదయ్య









శంకర్పల్లి మేజర్ న్యూస్ (జులై 30) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నాసిరకం కూరగాయలు, విద్యార్థులకు నాసిరకంగా భోజనం తయారు చేయడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ, హాస్టల్లో, పాఠశాలలో విద్యార్థుల కోసం ఆలోచిస్తుంటే, సిబ్బంది మాత్రం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు. నాసిరకంగా కూరగాయలతో విద్యార్థులకు భోజనాన్ని అందిస్తే వారు అనారోగ్యం పాలవుతారని, ఇలాంటి విషయాల పట్ల ఎవరి పైనా అయినా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలకు టీచర్లు కూడా సరిగ్గా రావడంలేదని, దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఎవరికైనా ఇలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని మాకు ఇప్పియ్యండి

- మోకిలలో తాండావాసుల భూమిని కబ్జా చేసిన వైనం - న్యాయం చేయాలని ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచ్చిన బాధిత కుటుంబీకులు



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 30) మాభూమిని మాకు ఇప్పియ్యండి అని పొన్నగుట్ట తాండ వాసులు ఎమ్మార్వో దగ్గర మొరపెట్టుకున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలం పొన్నగుట్ట తండాకు చెందిన వాల్య అనే వ్యక్తికి కిషన్, శంకర్, రాంసింగ్, అమ్రియా అనే నలుగురు కుమారులు ఉన్నారు. వాల్యాకు మోకిల లో సర్వేనెంబర్ 96/130 లో 4.01 ఎకరాల భూమిని అసైన్డ్ భూమిని ప్రభుత్వం 1967 లో కేటాయించింది. అప్పటినుండి వారు ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి సాగించుకున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం వాల్యా మృతిచెందగా వారి కుమారులు నలుగురు అదే భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించారు. అయితే కొన్ని నెలల క్రితం మోకిల తాండాకు చెందిన ఒక వ్యక్తి , వాల్య కుమారులను బెదిరించి, వారి భూమిని కబ్జా చేసి, వారి భూములోకి వస్తే చంపుతానని బెదిరిస్తున్నాడని తెలిపారు. ఈ విషయంపై ఎవరికి చెప్పిన భయపడేది లేదని, వారిని హెచ్చరించడాని తెలిపారు. ఈ విషయంపై తాము ఎన్నోసార్లు తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, కానీ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ భూమిని అధికారులు తమకు అప్పగించి న్యాయం చేయాలని, ఆ భూమి తమకు జీవనాధారం అని తెలిపారు. ఒకవేళ అధికారులు తమకు న్యాయం చేయకపోతే తాసిల్దార్ కార్యాలయం ముందు తమ కుటుంబ సభ్యులమంతా దీక్ష చేస్తామని అన్నారు.

# ఏపీ లిక్కర్ స్కాం శంషాబాద్‌లో సంచలనం

- శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్ హౌస్ లో తెల్లవారుజామున ఏపీ సిట్ అధికారులు తనిఖీలు - 12 అట్ట పెట్టలలో 11 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్న ఏపీ సిట్ పోలీసులు



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 30) : ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది బుధవారం తెల్లవారుజామున శంషాబాద్ మండలం కాచారం గ్రామంలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా ఉన్న సులోచన ఫామ్ హౌస్ లో ఏపీ సిట్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. సులోచన ఫామ్ హౌస్ లో నిర్వహించిన సోదాల్లో 12 అట్టపెట్టెల్లో దాచిన 11 కోట్ల నగదును ఏపీ సిట్ పోలీసులు సీజ్ చేశారు. లిక్కర్ స్కాం కేసులో మొదటి నిందితుడైన రాజరెడ్డి ఆదేశాల మేరకు తాను ఆ డబ్బును దాచి ఉంచినట్లు వరుణ్ తెలిపాడని సిట్ అధికారులు పేర్కొన్నారు. వరుణ్ చాణిక్య కలిసి ఆ నగదును దాచినట్లు అంగీకరించారని తెలిపారు. రాజ్ కేసిరెడ్డి చాణిక్య ఇచ్చిన ఆదేశాల మేరకు 2024 జూన్ లో విజయ్ సహకారంతో వరుణ్ 11 కోట్ల నగదు ఉన్న 12 అట్టపెట్టలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్ హౌస్ లో దాచి పెట్టినట్లు సిట్ విచారణలో తెలిపాడు. కాగా తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన ఏపీ లిక్కర్స్ గమ్ కేసులో సుమారు 3500 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు గుర్తించింది జరగ ఇప్పటికే పలువురు కీలక నేతలు వైసిపికి చెందిన నేతలు అరెస్టు చేశారు.

# రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 30): మండలంలోని దెబ్బడగూడ గ్రామానికి వెళ్ళే బీటీ రోడ్డుకు మట్టితో తాత్కాలిక మరమత్తులు చేపట్టారు. అనేక రోజుల నుండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న అధ్వాన్నంగా ఉన్న రోడ్డుకు బుధవారం బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటీ దేవేందర్ రెడ్డి సహకారంతో భారీగా ఏర్పడిన గుంతలలో మట్టిపోసి చదును చేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



రోడ్డులో మట్టి పోసి గుంతలు పూడ్చుతున్న ట్రాక్టర్

# మైనర్ బాలికకు విముక్తి కలిగించిన అధికారులు

▶▶ 13యేండ్ల బాలికను వివాహం చేసుకున్న 40యేండ్ల వ్యక్తితో పాటు మైనర్ బాలికల తల్లి, పెళ్ళి సంబంధం చూసిన వ్యక్తి, పురోహితుడిపై కేసులు నమోదు ▶▶ మైనర్‌ను రెస్క్యూహోంకు తరలించి వివాహం చేసిన, చేసుకున్నవారిని కటకటాల్లోకి నెట్టిన అధికారులు ▶▶ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడి చొరవతో మైనర్ బాలికకు విముక్తి కల్పించిన పోలీస్, రెవెన్యూ అధికారులకు మండల ప్రజల అభినంధనలు



మైనర్ బాలికతో వివాహం చేసుకుంటున్న **40యేండ్ల వ్యక్తి (ఫైల్)**

నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 30): ముక్కుపచ్చలారని 13 యేండ్ల మైనర్ బాలికతో 40యేండ్ల వ్యక్తికి వివాహం జరిపించిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే ఎరంగారెడ్డి జిల్లా చేవెల్ల మండలం కందవాడకు చెందిన శ్రీనివాస్‌గౌడ్ (40)తో నందిగామ మండలానికి చెందిన 13యేండ్ల మైనర్ బాలికతో ఈనెల 28న వివాహం జరిపించగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఈ విషయాన్ని మండల రెవెన్యూ, పోలసు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో వెంటనే స్పందించిన తహసీల్దార్ రాజేశ్వర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్‌లు రంగంలోకి దిగి మైనర్ బాలికను వివాహం చేసుకున్న శ్రీనివాస్‌గౌడ్, సదరు బాలిక తల్లి స్రవంతి, సంబంధం చూసిన పెంటయ్య అనే వ్యక్తితో పాటు వివాహం జరిపించిన పురోహితుడు కమ్మరి ఆంజనేయులుపై కేసులు నమోదు చేసి మైనర్ బాలికను రెస్క్యూహోంకు తరలించారు. మైనర్ బాలికకు విముక్తి కల్పించిన పోలీస్, రెవెన్యూశాఖల అధికారులకు మండల ప్రజలు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మా సమస్యలు తీర్చండి సార్...

**కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన జగన్ గూడ మాజీ సర్పంచ్**

**శామీర్ పేట,మేజర్ న్యూస్,(జూలై30):** మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ జగన్ గూడ లోని సమస్యలను పరిష్కరించాలని మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి బుధవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేసి, ఆత్మీయంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ......

జగన్ గూడ,సంపన బోల్ ప్రాంతాల్లో నెలకొన్న మంచినీటి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,మ్యాన్ హోల్స్, స్మశాన వాటికలో వాటర్, విద్యుత్, ప్రభుత్వ పాఠశాల వద్ద సిసి రోడ్డు వంటి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం అందజేశామని అన్నారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి మౌలిక సదుపాయాల, అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో ప్రణాళిక రూపొందించి సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు జంగారెడ్డి, జహంగీర్, నాగరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆగష్టు రెండున జరుగు మహాగర్జన సన్నక సభను విజయవంతం చేద్దాం

**– పెద్దేముల్ మండల ఇన్‌చార్జీ మామిడి నర్సింములు**



పెద్దేముల్ మండల జనగాం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నర్సిములు, స్వామిదాస్

కొడంగల్‌లో జరుగు వికలాంగులు మరియు ఆసరా పింక్షన్‌దారులకు ప్రభుత్వం పెంక్షన్‌లు పెంచాలని ఏర్పాటు చేసిన మహగర్జన సన్నక సభకు పెద్దేముల్ ఇన్‌చార్జీ పులుసు మామిడి నర్సింములు, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్‌లు బుదవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హజరు కానున్నారన్నారు. ఇట్టి సభను విజయవంతం చేయాలని బుదవారం పెద్దేముల్ మండలంలోని జనగాం, మారేపల్లి గ్రామాలల్లో పర్యటించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు రూ.4000 వేల నుండి రూ.6000లు , ఆసరా మరియు చేయుత పెంక్షన్ దారులకు రూ.2000 నుండి రూ.4000వేల వరకు పెంచాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అగష్టు రెండున ఉదయం 10 గంటలకు కొడంగల్ నియోజక వర్గంలోని మురారి పంక్షన్ హల్‌లో జరుగు కార్యక్రమానికి మంద కృష్ణ మాదిగ ముఖ్య అథితులుగా పాల్గోన జరుగుతుందన్నారు. ఇందుకు అన్ని గ్రామాల పెంక్షన్ దారులు పెద్ద సంఖ్యలో పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కొరారు.ఈ కార్యక్రమంలో వృద్దులు, వికలాంగులు, ఓంటరి మహిళలు పాల్గోన్నారు.

# శ్రీరంగవరంలో ఆలయాల పునర్నిర్మాణానికి శ్రీకారం

**... రూ.80 లక్షల దాతృత్వంతో**

**ముందుకొచ్చిన శైలజ, విజయానందరెడ్డి**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 30):** శ్రీరంగవరం గ్రామ ఆధ్యాత్మికతకు నూతన శోభ అందించేందుకు గ్రామంలోని ముత్యాలమ్మ, నల్లపోచమ్మ, దుర్గమ్మ, మంగళమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ పుణ్యకార్యంలో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు శైలజ, మాజీ సర్పంచ్ విజయానందరెడ్డి కీలక పాత్ర పోషించారు.సుమారు రూ.80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పునర్నిర్మాణ కార్యక్రమానికి వీరిద్దరూ తమ సొంత ఖర్చుతో పాటు గ్రామస్తుల సహకారంతో నిధులు సమకూర్చారు. “ఆలయాల అభివృద్ధి ద్వారా భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే కాక, గ్రామ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగించడమే మా లక్ష్యం” అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నరసింహ, పార్టీ అధ్యక్షుడు బిక్షపతి, మాజీ వార్డు సభ్యులు నాగార్జున రెడ్డి, యాదయ్య గౌడ్, పెంటారెడ్డి, బాలమణి, ఏసు, కృష్ణారెడ్డి, ఎస్.నరసింహారెడ్డి, బాలరాజ్, ప్రవీణ్, అసిఫ్, గడ్డం మల్లేష్, నారాయణ, మంగళ శ్రీనివాస్, కుమ్మరి బాబు, గడ్డం మల్లేష్ నవీన్, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, ధర్మయ్య, ఆది శంకరయ్య, కొరివి నారాయణ, దుబ్బ రాజయ్య, నరహరి కుమార్ పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై గంగాజలాభిషేకాలు, ప్రత్యేక పూజలతో కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్థుల నుండి విరాళాలు, మద్దతు వెల్లువెత్తుతోంది.

# చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టరిత్యచర్యలు

**యస్.ఐ రహూఫ్.వార్డెన్ తుల్జారం.**

**మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై30)** చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్య చర్యలు తప్పవని,18 ఎండ్ల లోపు పిల్లను చదివించాలనీ మర్పల్లి యస్.ఐ రహూఫ్,సిరిపురంవార్డెన్ తుల్జారాంలు అన్వారు.మర్పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్బంగా గ్రామంలో ప్రజలకు చట్టాలపై అవగహన సదసుక్సను నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లేబర్ చట్టం,బాల్యవివహాల చట్టాల గురించి అవగహన కల్గి ఉండాలని సూచించారు.ర్.ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ వరకట్నం వేధింపులకు గురైె మహిళలకు వరకట్నం వేధింపు చట్టం ఉందని చట్టం గురించి మహాళలు తెలుసు కోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకుల సంజీవరెడ్డి,గ్రామ కార్యదర్శీ చంద్రశేఖర్లు ,గ్రామ ప్రజలు పాల్గోన్నారు.



# స్థానిక సమరంలో బాజాపా జెండా రెపరెపలాడాలి

**బాజాపా జిల్లా అధ్యక్షుడు కే.రాజశేఖర్‌రెడ్డి**



**మర్పల్లి మేజర్‌న్యూస్,(జులై30)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని అన్ని స్థానాలను బాజాపా కైవసం చేసుకోవాలని జిల్లా భారతీయా జనతాపార్టీ అధ్యక్షుడు కే.రాజశేఖర్‌రెడ్డి కార్యకరత్లకు సూచించారు. మండలలలంఓని ఓ ఫాంహౌజ్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్,బిఆర్ యస పార్టీలను ప్రజలు విశ్వసించే సరిస్తితిలో లేరని ఇప్పడి నుండే స్థానిక సంస్థల ఎన్నికలలో మనం రానించాలంటే ప్రజలలను చైతన్యం చేయాలని కాంగ్రెస్, బిఆర్‌యస్ దోందుదొందే నని ప్రజలకు అవగహాన కలించాలని ఆయన సూచించారు. ఎన్నికలలోపోటి చేయడం ఆశామాషికాదని తమే గెలుస్తున్నామని ప్రజలలో నమ్మకం కలిగించి అభివృద్ధి పట్ల ముందుగానే హామిలు చె ప్పి గెలుపొందడానికి ప్రతి కార్యకర్త ఓసైనికులిలా యుద్ధం చేయాలని ఆయన తెలిపారు.నాయకులు రమేశ్వర్‌రెడ్డి, యాదవరెడిశివరాజ్బులరాం, ప్రీమంత్, నాగన్న,అన్నపూర్ణ, మహేశ్వరి సంగమేవ్, నరేశ్,అమర్‌నాథ్,తదితులు పాల్గోన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**దోమ, మేజర్ న్యూస్ (జులై 30):**
దోమ మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన మాల చంద్రమ్మ మంగళవారం రాత్రి మరణించారు.

గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్చే మృతురాలి కుమారుడు పెద్ద దస్తయ్య కు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం 5000 రూపాయలు అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోతిరెడ్డిపల్లి శ్రీను, మాల అంజిలయ్య, శ్రీను, దస్తయ్య, రామయ్య, దస్తయ్య, నరసయ్య పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రారంభిస్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 30)**
పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బైరం సోనీ, లక్ష్మమ్మ ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, మార్కెట్ కమిటీ రాంచెంద్రయ్య, భరత్ రెడ్డి, నాగని ఎల్లయ్య,మాజీ వార్డ్ మెంబెర్, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, స్థానిక నాయకులు బైరం కృష్ణయ్య, పోతగాళ్ళ బాలకృష్ణ, లొడ్డ గోపాల్, కళ్యాణ్, మురళి, దోషి బీమమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ముందుకు రావాలి




- సాధన, ఆర్పీఎఫ్ సంయుక్తంగా అవాహన
- పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ నారాయణ రెడ్డి
- ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేష్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 30):** మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. సాధన ఎన్జీఓ ఆర్పిఎఫ్ సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మానవ అక్రమ రవాణా జరుగుతున్న విధానంపై అవగాహన కల్పించారు. ఆర్పీ ఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. మానవ అక్రమ రవాణా నుంచి బాలబాలికలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎల్ఏ సెక్రటరీ వెంకటేశం, ఆర్పీఎఫ్ ఏఎస్ఐలు ప్రభాకర్, జనార్దన్ రెడ్డి, సాధన ఎన్జీఓ ప్రతినిధులు నర్సిం హులు, అంజయ్య, రోజా, ప్రకాష్, ఏహెచ్ టీ యూ హెడ్ కానిస్టేబుల్ అలీమోద్దీన్, చైల్డ్ లైన్ ప్రతినిధి మహేష్, జీఆర్పి కానిస్టేబుల్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం


గుర్తు తెలియని మృత దేహం

**మేడ్చల్, మేజర్ న్యూస్, (జూలై 30):**
మేడ్చల్ మండలంలోని కండ్లకోయ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ సమీప బహిరంగ ప్రదేశంలో బుధవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. సుమారు మధ్యాహ్నం 1 గంట సమయంలో స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న మేడ్చల్ పోలీసులు, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.మృతుడు పురుషుడు కాగా, వయస్సు సుమారు 45-50 ఏళ్లు, ఎత్తు 5 అడుగులు 6 అంగుళాలు, తెలుపు రంగు శరీర వర్ణం కలిగి ఉన్నాడు. మృతుడు పసుపు మరియు నలుపు రంగు పూర్తిచేతుల టీ షర్ట్, బూడిద రంగు కాటన్ ప్యాంటు ధరించి ఉన్నాడు.పోలీసులు మృతదేహాన్ని గుర్తింపు కోసం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ వివరణకు సరిపోయే కోణంలో ఎవరైనా కుటుంబ సభ్యులు లేదా స్నేహితులు తమ పరిధిలో ఎవ్వరైనా కనిపించకుండా పోయినట్లయితే వెంటనే మేడ్చల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి అని అధికారులు తెలిపారు.

**సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:** 94906 17160 ; 87125 68305.
ఎస్.ఎచ్.ఓ, మేడ్చల్ పోలీస్ స్టేషన్

# తడి,పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న : బిజెఎంసి కమిషనర్

**గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 30)**
తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని పలు కాలనీలలో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర. బుధవారం ఉదయం 1వ డివిజన్ తిరుమల హిల్స్ కాలనీ లో తడి చెత్త పొడి చెత్త మరియు హానికారక చెత్త పై కమిషనర్ కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం వలన చెత్త సమస్య చాలావరకు పరిష్కారం అవుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ చెత్తను వేరు చేసి ఇవ్వాలని కోరారు. అనంతరం డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఇ యాదయ్య, ఏఈ. రాజ్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్, వార్డ్ ఆఫీసర్ గణేష్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్‌కు ఎవరు బానిసలు కావొద్దు

## – పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 30)**:

డ్రగ్స్‌కు ఎవరు బానిసలు కావద్దని పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ అన్నారు. బుదవారం పెద్దేముల్ ప్రభుత్వ జూనియక్ కళాశాలల్లో విద్యార్థులకు మత్తు పదార్థాలు వాడకం , అరికట్టడం అనే కార్యక్రమంపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఎవరైన డ్రగ్స్ వాడితే వారి వివరాలు అందిచాలని, అందించిన వారి సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ వాడటంతో ఎంతో మంది ప్రాణాలు నష్టపోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేవారు. ఈ కార్యక్రమంలో అన్వర్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.


పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మాట్లాడుతున్న ఎస్ఐ వేణుకుమార్

# నేడు గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లు

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 30):**
సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలుర) కొడంగల్‌లో 2025-2026 విద్యాసంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీలలో సీట్ల భర్తీకి గురువారం స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ రామదాసు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒరిజినల్ సర్టిఫికేట్స్ పరిశీలనతో గురువారం సాయంత్రం విద్యార్థుల జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ టీసీ, బోనఫైడ్, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఎస్సెస్సీ మెమో, ఆధార్ కార్డుతో హాజరు కావాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి

- తాజా, మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న శ్రీనివాస్, ఆరోగ్య రెడ్డి

**కందుకూరు,మేజర్‌న్యూస్ (జూలై 30):**
మాజీ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తాజా మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ అన్నారు.మండలంలోని బాచుపల్లి గ్రామం కెకే బస్తీలో డిఎంఎఫ్‌టీ నిధులు 10 లక్షల రూపాయలు ఎమ్మెల్యే సహకారంతో మంజూరు కావడంతో బుధవారం సీసీరోడ్డును ప్రారంభించారు.

ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.సీసీ రోడ్డు ప్రారంభించడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ సబితారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరోగ్యరెడ్డి, తామస్‌రెడ్డి,ధన్‌రాజ్‌రెడ్డి, తాతిరెడ్డి మారెడ్డి, తుమ్మ ఆరోగ్య రెడ్డి, తుమ్మ లుషమ్మ, పాతమ్మ,చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార రంగాల్లో రాణించాలి

- మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం
- ఈవీ స్టేషన్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే


ఈవీ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 30) :**
వ్యాపార రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో డా.మల్గారి వైభవ్‌రెడ్డి, కొత్తకాపు రామకృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఈవీ చార్జింగ్ స్టేషన్‌ను బుధవారం మాజీ ఎంపీపీలు మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డిలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మారుతున్న కాలానికి అనుగుణంగా వాహనాల్లో మార్పు రావడం జరిగిందని, ప్రస్తుతం ఎక్కువగా ఎలక్ట్రికల్ వాహనాలు వాడుతున్నారని తెలిపారు. ఈవీ వాహనాదారులకు అందుబాటులో ఉండేవిధంగా ఈవీ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహనదారులకు మెరుగైన సేవలందించాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, కృష్ణాగౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, నాయకులు ప్రవీణ్, వెంకటేష్, అభిలాష్, విష్ణు, అనంద్, జయసింహా, ప్రీతమ్, అఖిల్ తదితరులు ఉన్నారు.

# సీఎం ఇలాకలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

# బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు



**● బొట్లవాని తండాలో...**
**బీఆర్ఎస్ పార్టీ జండా ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**

**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (జూలై 30):**బొంరాస్ పేట్ మండల పరిధిలోని బొట్లవాని తండా లో మాజీ శాసనసభ్యుడు పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో మంగళవారం నాడు బొట్లవాని తండా చెందిన యువకులు, తండావాసులు, బలు నాయక్, కలు నాయక్, రమేష్ నాయక్, రవి నాయక్, నాని , రాహుల్ ,శంకర్, గోపాల్ ,తదితరులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో

35 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారిని ,పట్నం నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమయిందని, మళ్ళీ కెసిఆర్ రావాలి,కావాలి అంటున్నారు అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదు అని బంజారా తండాలను గ్రామ పంచాయితీ చేసిన ఘనత కెసిఆర్ అని అన్నారు.మాటలు ఎక్కువ చేతలు తక్కువ, పోయిన వానకాలం రైతుబంధు యాసంగి రైతుబంధు ఎగ్గొట్టారని,అన్నారు. కేసీఆర్ గెలిచిన తర్వాత రైతులకు ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించి రైతు బంధు పథకం తెచ్చారని ఆ ఘనత కెసిఆర్ కు మాత్రం దక్కుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే వాటిని మరిచిపోయిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రైతులకు ఎల్లవేళలా అండగా నిలిచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకున్న ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.కేసీఆర్ ఉన్నప్పుడు ఏ రోజు ఎరువుల కొరత రాలేదు అని, ఇప్పుడు మీ పాలనలో జనుము, జీలుగ విత్తనాల ధరలు పెంచి వాటిని కూడా సకాలంలో అందించక దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. కనీసం రైతులకు విత్తనాలు, యూరియా అందుబాటులో లేకుండా కొరత తీసుకొచ్చారని రైతులను పలు రకాల ఇబ్బందులకు గురిచేస్తున్న రన్నారు. ఇది చేతకాని ప్రభుత్వం కచ్చితంగా మళ్ళీ ఎన్నికల్లో గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమే అని అన్నారు.కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని వచ్చే స్థానిక ఎన్నికల్లో మళ్లీ సర్పంచ్, మండల, జిల్లా పరిషత్తులు స్థానాలను గెలవాలి. అందరం కలసి ఐక్యత తో ముందుకు పోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, నెహ్రూ నాయక్, చాకలి అంజలి, మాజీ ఎంపిటిసి తిరుపతి, మాజీ ఎంపీటీసీ నరసింహ నాయక్, మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, మల్లేష్ గౌడ్, పూల్ సింగ్, లక్ష్మణ్ నాయక్, సోమ నాథ్, రవి గౌడ్, నరేష్ గౌడ్, శ్రీనివాస్, తదితరులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలి

**- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి**

**ధారూర్,మేజర్ న్యూస్ (జూలై 30):**

మండల పరిధిలోని తరిగోపుల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ సార్ కోరిక మేరకు బుధవారం పాఠశాలకు వెళ్లి విద్యార్థినీ విద్యార్థులకు, టై, బ్యాడ్జ్,బెల్ట్ పార్టీ నాయకులతో కలిసి 120 మంది విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు సరైన విద్యతోపాటు పుస్తకాలు నోట్ బుక్స్ రెండు జతలు నాన్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారం.విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఎదగాలని విద్యార్థులను తెలిపారు.




ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి ని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చిట్టి శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు యాదయ్య, మాజీ వార్డు సభ్యులు శేఖర్ రెడ్డి, శ్యామలయ్య, దస్తయ్య గౌడ్, మాజీ పాఠశాల చైర్మన్ వెంకట్రావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బ్యాగరి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, నాయకులు కోవూరి రామచంద్రయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొవ్వూరు బందెయ్య, పార్టీ నాయకులు తలారి యాదయ్య,శివాజీ రావు, మౌనయ్యా చారి, బెన్నూరి రాములు సాయిలు బేగరీ రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్ల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**సీఐటీయూ ఆధ్వర్యంలో మహాసభ, కార్మిక హక్కుల కోసం కీలక తీర్మానాలు**




**కీసర,మేజర్ న్యూస్ (జూలై 30):**
కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (DMWU-CITU) విస్తృతస్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యూనియన్ తొలి మహాసభను నిర్వహించారని సీఐటీయూ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నాయకులు బంగారు నర్సింగరావు తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రజాతంత్ర ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ వినోద మాట్లాడుతూ – మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు. సీఐటీయూకు బలమిచ్చేలా ప్రతి కార్మికుడు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కీసర మండల సీఐటీయూ నాయకుడు చింతకింది అశోక్ మాట్లాడుతూ – కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక హక్కులను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.తర్వాత, దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
నూతన కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి:
**అధ్యక్షుడు:** బంగారు నర్సింగరావు
**ఉపాధ్యక్షులు:** దప్పు కృష్ణ, చెన్నూరు కృష్ణ, ముక్కెర కృష్ణ
**ప్రధాన కార్యదర్శి:** గడ్డం వెంకటేష్
**సహాయ కార్యదర్శులు:** కె. అశ్విని, కె. లావణ్య, ఎం. రాజేశ్వరి
**సంయుక్త కార్యదర్శులు:** ఎడ్ల. రాములు, బి. వెంకటేష్, ఎం. యాదమ్మ, డి. మాతమ్మ, జి. లక్ష్మి, వీరేష్
**కోశాధికారి:** మోత్కుపల్లి రాములమ్మ
కమిటీ సభ్యులు: ఎన్. సుధాకర్, ఎం. యాదగిరి, కె. రాజు, బి. సుధాకర్, జి. నర్సింగరావు, ప్రకాష్, దేవేందర్, మల్లేష్, రాణి, ప్రభాకర్, నాగరాజు, పరశురాం, శశిరేఖ, భారతి, శ్యామల తదితరులు.ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ –"కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం కృషి చేస్తుంది. కార్మికులందరూ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలి" అని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌లు అందజేసిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి....



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(జూలై 30):** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అచ్చుకట్ల మైముదా బేగం, ఈడిగి జ్యోతిలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదింటి వారికి సొంతింటి కలను నెరవేస్తుంది అని అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ప్రవేశ పెట్టే ఏ పథకమైన ప్రజలకు అందుతాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొంత సమయంలో పేదలకు తగిన న్యాయం చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి,జంగం వీరన్న,మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప,కాంగ్రెస్ నాయకులు జగన్ గౌడ్,ఎల్లప్ప, ఆలేటి సాయిలు అంజి గౌడ్,షఫీ,పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన చెల్లాపూర్ గ్రామ నాయకులు....



దౌల్తాబాద్, మేజర్ న్యూస్(జూలై 30):చేల్లాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి చెల్లాపూర్ గ్రామ యువకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ వెంకటమ్మ పకిరప్ప,మాజీ సర్పంచ్ శరణయ్య, మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్,పటేల్ లింగప్ప,స్పెషల్ ఆఫీసర్ నాగేందర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం,గురువు బస్వరాజ్,కోస్గి రామకృష్ణ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజప్ప,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాఘవేందర్, రాజ్ న్యూస్ రిపోర్టర్ నల్లగొండ చంద్రశేఖర్, ఏబీఎన్ రిపోర్టర్ హన్మంతు,సుంకరి శివకుమార్,డీలర్ వెంకటప్ప,చింతకాయల పెద్ద రాములు, సాలె నాగప్ప,యు.దేవేందర్,వడ్ల బ్రహ్మానందం,ఆర్.మహేష్ కుమార్, జి.కృష్ణ ,కొలుముల రాజు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# లోంక నర్సిములును పరమార్శిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



హైద్రాబాద్‌లో చికిత్స పోందుతున్న లోంక నర్సిములును పరమార్శిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 30):**
తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ- బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో తాండూరులో చికిత్స పోందుతున్నాడు. బుదవారం హైద్రాబాద్‌లో చికిత్స పోందుతున్న విషయాన్ని తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వెళ్లి ఆయనను పరమార్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలసుకున్నారు. ఎమ్మెల్యేతో పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్‌తో పాటు పలువురు ఉన్నారు.

# కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 30): మాడ్గుల మండలం అవురుపల్లి, నల్లవారిపల్లి గ్రామాలకు చెందిన గౌడ సామాజికవర్గస్థుల ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టిన కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ స్థలాన్ని బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా చేపట్టనున్న కంఠమహేశ్వర స్వామి ఆలయానికి ప్రహరీ గోడ, సీసీ రోడ్డు, బోరు మోటర్ మంజూరు చేయాలని ఆలయ నిర్మాణ కమిటి చైర్మన్ రవి కుమార్‌గౌడ్ ఎమ్మెల్యేను కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఆలయ నిర్మాణం పనులు జరుగుతుంటే వీలును బట్టి నిధులను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.అంతకుముందు ఆలయ కమిటీ చైర్మన్ బాలమోని రవికుమార్‌గౌడ్, మండల గౌడసంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్‌లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్, ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులు గౌని వెంకటయ్య గౌడ్, ప్రచార కార్యదర్శి కేశమోని శ్రీనివాస్‌గౌడ్, సలహాదారులు గౌని నిరంజన్ గౌడ్, బాలమోని కృష్ణయ్యగౌడ్, కోశాధికారి అలువాల వెంకటయ్య గౌడ్, , గౌని శ్రీనివాస్ గౌడ్, బాలమోని వెంకటయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గౌని చిన్న నర్సింహ్మాగౌడ్, బాలమోని శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్‌కార్డుల మంజూరుతో పేద కుటుంబాల్లో ఆనందం

★లబ్ధిదారులకు మంజూరైన కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేసిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్, విజయడైరీ చైర్మన్, మాజీ కోఆప్షన్ సభ్యులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 30):కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం యేడాదిన్నర పాలనలోనే ఇచ్చిన హామి మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్‌కార్డులు మంజూరుచేయడంతో నిరుపేదల్లో ఆనందం చోటుచేసుకుంటున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తమ్మ జోజిరెడ్డిలు అన్నారు. రేషన్‌కార్డుల కొరకు దరకాస్తు చేసుకొని దశాబ్ధ కాలంగా రెవెన్యూ మండల, జిల్లా కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయిన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎనలేని నమ్మకం ఏర్పడిందని వారు పేర్కొన్నారు. మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కొత్త రేషన్‌కార్డులను బుధవారం వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో 666 మందికి కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు కాగా 2300 మందికి రేషన్‌కార్డుల్లో అధనపు కుటుంబ సభ్యుల వివరాలతో రేషన్‌కార్డులు మంజూరుకావడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామిని తూచా తప్పక అమలుచేస్తుందని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు మండల కాంగ్రెస్ పార్టీ శాయశక్తులా కృషిచేస్తుందని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తుల్జాభవాని ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం

▶▶ ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ సొంత నిధులు రూ.6లక్షలతో రాజీవ్‌నగర్ తాండలో తుల్జాభవాని ఆలయ నిర్మాణం

▶▶ తాండవాసులు, నాయకులతో కలిసి ఆలయ ముఖద్వార ప్రతిష్టకు పూజలు చేసిన భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 30): రాజీవ్‌నగర్‌తాండలో నూతనంగా చేపట్టిన తుల్జాభవానీ ఆలయ నిర్మాణానికి తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు తెలిపారు. తాండవాసుల కోరికమేరకు 6లక్షల రూపాయల సొంత నిధులను అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళంగా అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈమేరకు మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్‌తాండలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ దంపతుల సహకారంతో నిర్మిస్తున్న తుల్జాభవానీ ఆలయంలో బుధవారం రాతితో తయారు చేయించిన ఆలయ ముఖద్వార ప్రతిష్ట కార్యక్రమంలో భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తాండలో తుల్జా భవాని మాత ఆలయ నిర్మాణానికి తోడ్పాటునిచ్చిన అనురాధకిషన్‌రెడ్డి దంపతులను తాండవాసులు, నాయకులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్కులపల్లి గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు మారంపల్లి సోమయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మేరావత్ రమేష్‌నాయక్, బై యాదయ్య, కొత్త మల్లయ్య, జింకల లక్ష్మయ్య, దానయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 30) ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పనులు పూర్తి చేయాలని అన్నారు. బుధవారం పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి సందబాయి వరకు రూ.5 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులు ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు నాణ్యతగా, వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీని అభివృద్ధి పరిచేందుకు రూ.25 కోట్లతో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని ఇప్పటికే రూ.10 కోట్ల నిధులు సిద్ధం చేయగా మరో రూ.15 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభ్యర్థించగా సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు.

## మున్సిపల్ ప్రత్యేక అధికారిగా వెంకటనారాయణ బాధ్యతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 30):జల్ పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారిగా జి వెంకట నారాయణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన వెంకట్ నారాయణ మాట్లాడుతూ. ప్రజల సమస్యలపై దృష్టి సారించి, మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 30):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీకి చెందిన కటికారి వెంకటేష్ చిన్నమ్మ కుమారుడు శివకుమార్(30) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 29న శివకుమార్ ఉద్యోగానికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి బయటకి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు శివకుమార్ తన వాట్సాప్ నుండి వాయిస్ సందేశాన్ని వెంకటేష్ కు పంపాడు. అందులో అమ్మానాన్న జాగ్రత్త, తమ్ముడికి మార్గదర్శకత్వం ఇవ్వు అని ఉండడంతో, వెంటనే వెంకటేష్ తన సోదరుడికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని ఉంది. దీంతో వెంకటేష్ తన సోదరుడి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. ఈనెల 7న తన సోదరుడు శివకుమార్ భార్య మాధవి ఆత్మహత్య చేసుకుని మరణించిందని, ఈ విషయంలో అతను నిరాశ చెంది ఇంటి నుండి వెళ్లిపోయాడని పహాడీ పోలీసులకు వెంకటేష్ ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

### చౌదరి గూడెం మండలములో శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:30):. మండల ప రిధి లో నీ పెద్ద ఎలికిచర్ల గ్రామములో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు శరవేగంగా పనులు జరుగుతున్నాయని స్థానిక ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ గ్రామానికి చెందిన వనం పల్లి శ్రీను ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో బాగంగా బుధ వారం నాడు ఇంటి స్లాబ్ వేయుటకు ముందు పూజా కార్యక్రమాల లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, నిలయా, శ్రీ శ్రీలం, తాజుద్దీన్, ఆ గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వై. మురళి కృష్ణ యాదవ్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్: ( జూలై:30): జిల్లేడు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల యాదయ్య కూతురు పెళ్లి వేడుకలో బుధవారం నాడు మురళి కృష్ణ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు, మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బంగారు రామచంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత వ్యాపారాలతోనె ఆర్థికాభివృద్ధి సాధ్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 30) సొంత వ్యాపారాలతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపి శెట్టి రాము అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన పద్మ భాస్కర్ దంపతులు నూతనంగా ఏర్పాటుచేసిన టైలర్ షాపు పూజ కార్యక్రమంలో రాము శ్వేత దంపతులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం రాము మాట్లాడుతూ సొంత వ్యాపారాలతోనె ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని, మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే సొంత వ్యాపారాలతోనె అది సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు, వ్యాపారాలలో మెలుకువలు నేర్చుకొని స్వతగా ఏ వ్యాపారం చేసినా ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు, మహిళలు తమకు నచ్చిన వృత్తి ని ఎంచుకొని తక్కువ పెట్టుబడితో స్థాపించి అందులో రాణించి ఇతరులకు ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని చెప్పారు. వ్యాపారాలలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజల మన్ననలను పొంది స్థిరపడాలని ,నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, శ్రీను, శ్రీను నాయక్, భూపతి రెడ్డి, రమేష్, ఆనంద్, గోపి, భాస్కర్ తదితరులున్నారు.

# కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి

- రుక్మాపూర్‌లో రూ.5లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసిన
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌కుమార్


పెద్దేముల్ మండల రుక్మాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న రమేష్‌కుమార్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 30)ః కేంద్రం నిధులతోనే గ్రామాలు, పల్లెలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నాయని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్ కుమార్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో కేంద్రం నిధులతో మంజురైన రూ. 5లక్షల సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నిధులతోనే ప్రతి గ్రామం, ప్రతి పల్లె అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడి అధ్వర్యంలో అభివృద్ధి చెందుతున్న దేశంగా అడుగులు వేసిందని కొనియాడారు. దేశ ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే ఏ కైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. మన భారత ప్రధాన్ని నరేంద్ర మోడి పాలన మచ్చలేని విధంగా కొనసాగుతుందన్నారు. ఊరూర కేంద్ర ప్రభుత్వ పథకాలే దర్శన మిస్తున్నాయన్నారు. నరేంద్ర మోడి పాలనలో ప్రతి యువకుడు కార్యకర్తగా పనిచేయడానికి ముందుకు వస్తున్నారని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో తాండూరు నియోజక వర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేషం , జిల్లా కార్యవర్గ సభ్యుడు సంధీఫ్ కుమార్, గ్రామస్థులు చంద్రప్ప, మల్లేష్, శివతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# అంతర్జాతీయ స్థాయి అత్యాధునిక టెక్నాలజీ అభ్యాసాని ఆస్ట్రేలియా విక్టోరియన్ ఇన్‌స్టిట్యూట్‌తో కేపిఆర్ఐటి అవగాహణ ఒప్పందం

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 30) :** ఆస్ట్రేలియా మెల్బోర్న్ నగరంలోని విక్టోరియన్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో భాగస్వామ్యం కావడంతో విద్యార్థులకు గ్లోబల్ స్కోప్, ఇంటర్నేషనల్ ఎక్స్పో జర్, అత్యాధునిక టెక్నాలజీ అభ్యాసానికి అవకాశం ఉంటుందని కెపిఆర్‌ఈఎస్ వైస్ ఛైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఘణపూర్ కోమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో బుధవారం నూతన ఆవిష్కం ణలతో కూడిన భవిష్యత్తు కోసం అంతర్జాతీయ స్థా యిలో మరో ముందడుగు వేసే విధంగా విక్టోరియ న్ ఆఫ్ టెక్నాలజీ సిఈఓ అర్జున్ సూరపానేనితో అవగాహణ ఒప్పందం జరిగింది. ఈ మేరకు ప్రశా ంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునికి టెక్నాలజీతో అభ్యాసానికి ఇది మంచి అవకాశమని అన్నారు. ఈ కార్యక్ర మంలో కెపిఆర్ఐటి డైరెక్టర్ ప్రొఫెనర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీనాథ్ కాశ్యప్, కార్పోరేట్ రిలేషన్స్ డీన్ ఆనిష్ శ్రీవాస్తవ, కేరీర్ కన్సల్టెంట్ సిఈఓ, ఫౌండర్ మేనేని రోహిత్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విక్టోరియన్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులతో ప్రశాంత్ రెడ్డి.

# ఏ. టీ.యం.ఏ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పరిగి కమిటీ చైర్మన్, డైరెక్టర్లను సన్మానించిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 30)ః బుధవారం పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో ఏ.టీ.యం. ఏ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కమిటీ పరిగి చైర్మన్‌గా కక్కులూరి శ్రీనివాస్ రెడ్డి అధికారికంగా డైరెక్టర్లను,ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా బాధ్యతలు,స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డి ని పాలకవర్గ కమిటీ డైరెక్టర్లు గొడుగో ని పల్లి రాజశేఖర్,రెడ్డి, పాలేపల్లి నర్సింలు, ఊట్ పల్లి పట్లోళ్ల మాధవి, దాదాపూర్ లింగయ్య, సభ్యులుగా ప్రమాణం చేసిన ఇతర సభ్యులను ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ల తుది జాబితా విడుదల

- ఆగస్టు 1న కౌన్సిలింగ్‌కు హాజరు కావాలి
- డిఎం హెచ్‌ఓ డాక్టర్ సీ. ఉమా గౌరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై,30):** జిల్లాలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించబోయే మెడికల్ ఆఫీసర్ పోస్టులకు సంబంధించి తుది ఎంపిక జాబితాను మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచి నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారు ఆగస్టు 1న ఉదయం 11 గంటలకు మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించే కౌన్సిలింగ్‌కు హాజరుకావలన్నారు. విద్యా అర్హతలు, బోనోఫైడ్, స్థానికత (నేటివిటీ), కుల ధృవీకరణ పత్రాలు తదితర ఒరిజినల్ సర్టిఫికెట్లు తప్పనిసరి గా తీసుకురావాలని సూచించారు. నిర్ణీత సమయానికి హాజరుకాకపోతే ఎంపికపై ప్రభావం చూపవచ్చని ఆమె తెలిపారు.

## కీసర నూతన సీఐగా ఆంజనేయులు బాధ్యతలు




**కీసర, మేజర్ న్యూస్,(జులై 30):** కీసర నూతన సిఐగా అర్వపల్లి ఆంజనేయులు బాధ్యతలు బుధవారం స్వీకరించారు. కీసరలో విధులు నిర్వహించిన కస్పరాజు శ్రీనివాస్ ఎస్వోటి కి బదిలీపై వెళ్లగా భువనగిరి ఎస్ బి సిఐగా బాధ్యతలు నిర్వహించిన అర్వపల్లి ఆంజనేయులు బదిలీపై కీసర పోలీస్ స్టేషన్ కు వచ్చారు.

## తీజ్ పండుగలో మహిళా శక్తి ప్రతిభా ప్రదర్శనగా జైపూర్ మార్మోగింది

**గచ్చిబౌలి మేజర్ న్యూస్ :** రాజస్థాన్ సంస్కృతికి ప్రతిరూపమైన తీజ్ పండుగ జైపూర్ నగరాన్ని ఒక అద్భుత సాంస్కృతిక వేదికగా మార్చింది. మహిళ మహిమను ప్రతిబింబించే ఈ వేడుకలు ఈసారి వినూత్నంగా, సంప్రదాయానికి కొత్త పుంతలు తొక్కినట్టుగా సాగాయి. ఉపముఖ్యమంత్రి దియా కుమారి నేతృత్వంలో పండుగ నిర్వహణ పూర్తిగా మహిళల చేతిలోనే జరిగింది. శోభాయాత్రల నుంచీ, కళాప్రదర్శనలదాకా, ఆరతుల నుంచీ వాణిజ్య ప్రదర్శనలదాకా ప్రతిదీ మహిళల చుట్టూ తిరిగింది. సిటీ ప్యాలెస్ నుంచి ప్రారంభమైన తీజ్ శోభాయాత్ర త్రిపోలియా గేట్, చిన్న చౌపాడ్, చోగన్ మైదానం మీదుగా పాండ్రిక్ ఉద్యానవనంలో ముగిసింది. అలంకరించిన ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు, బగ్గీలు, వందల మంది కళాకారులు, ముఖ్యంగా మహిళా కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలిసారిగా మహిళా పూజారులు తీజ్ మాతకు ఆరతులు ఇచ్చారు. మహిళా పారిశ్రామికవేత్తలు నిర్వహించిన ఫెయిర్, డ్రోన్‌ల ద్వారా పుష్పవర్షం, 200కి పైగా ఎల్‌ఈడి స్క్రీన్లపై ప్రత్యక్ష ప్రసారం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాండ్రిక్ ఉద్యానవనంలో మహిళల హస్తకళలు, లహరియా వస్త్రాలు, మట్టి కళలు, పర్యావరణ ఉత్పత్తులు ప్రత్యేకంగా ప్రదర్శించబడ్డాయి. ఘూమర్, కాళ్‌బేలియా, భావాయి, కథక్ నృత్యాలు, సాంప్రదాయ ఊయలలు, మెహందీ స్టాళ్లు, స్థానిక వంటలు ఈ సంబరానికి మరింత చక్కదనం జతచేశాయి. ఈ సంవత్సరం తీజ్ పండుగ సంప్రదాయాలకు కొత్త ఊపిరి ఇచ్చింది. మహిళా శక్తికి, సమానత్వానికి, సాంస్కృతిక వారసత్వానికి అంకితమైన ఈ పండుగ ద్వారా జైపూర్ మరోసారి తన భౌగోళికాన్ని కాదు, తన ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసింది.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మైనారిటీ సమావేశం

**- స్వర్గీయ మాగంటి గోపినాథ్‌కి నివాళి**

**జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో డివిజన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్ గారి ఆధ్వర్యంలో మైనారిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం మొహమ్మద్ మొహిద్ నివాసంలో జరిగింది. జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపినాథ్ కి నివాళులు అర్పిస్తూ, సంతాపం తెలుపుతూ ..ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత గోపినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అలీ మాట్లాడుతూ సునీత కి మా పూర్తి మద్దతు ఉంటుంది. ఆమెను గెలిపించేందుకు మేమంతా కృషి చేస్తాం” అని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ గారు, డివిజన్ నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.